మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :88 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 25-08-2024 పేజీలు :4 వెల : 2రూ

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ మాదాపూర్‌లో ఉన్న హీరో అక్కినేని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారులు కూల్చి వేశారు. దీనిపై నాగార్జున హైకోర్టును ఆశ్రయించడంతో కూల్చివేతలపై స్టే ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఖండించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై ఏ కోర్టు స్టే ఇవ్వలేదని పేర్కొన్నారు. మరోవైపు.. తుమ్మడికుంట చెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ అనుమతులు కూడా లేవని వెల్లడించారు.

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మడికుంట చెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలను హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కలిసి ఇవాళ కూల్చివేసినట్లు చెప్పారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి అని.. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఎకరం 12 గుంటలు.. బఫర్ జోన్ పరిధిలోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఏవీ రంగనాథ్ వెల్లడించారు. ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని.. బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ – బీఆర్ఎస్ కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం ప్రయత్నించిందని.. అయితే సంబంధిత అధికారులు మాత్రం అందుకు అనుమతించలేదని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. ఇక తుమ్మడికుంటపై 2014లో హెచ్ఎండీఏ అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారని రంగనాథ్ వివరించారు. ఈ నోటిఫికేషన్ తర్వాత ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టుకు వెళ్లిందని.. దానిపై స్పందించిన కోర్టు.. చట్టబద్ధంగా ఉండాలని గతంలోనే ఆదేశించనట్లు చెప్పారు. 2017లో ఎఫ్‌టీఎల్ సర్వే నివేదికపై కేసు పెండింగ్‌లో ఉందని.. ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి ఇప్పటివరకు ఏ కోర్టు కూడా స్టే ఇవ్వలేదని రంగనాథ్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌కు సంబంధించి ఎన్ కన్వెన్షన్ తప్పుదోవ పట్టించి వాణిజ్య కార్యక్రమాలు సాగించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఇక ఈ ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడే మీడియాతో మాట్లాడారు. చెరువులు ఆక్రమణకు గురికాకూడదనే హైడ్రా ఏర్పాటు చేశామని.. నోటీసులు ఇచ్చాకే చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. నేరుగా చెరువులో కట్టిన నిర్మాణాలను మొదట కూల్చేస్తున్నారని చెప్పారు. గత 10 ఏళ్లలో ఆక్రమణకు గురైన చెరువులకు సంబంధించి శాటిలైట్ ద్వారా ఫొటోల ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రుణభారం ఉపశమనం కల్పించండి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్/న్యూఢిల్లీ, ఆగస్టు 24 సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బడ్జెటేతర రుణాల రీస్ట్రక్చరింగ్‌కు సహకరించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన ఢిల్లీలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమై, రాష్ట్రానికి రావాల్సిన నిధులపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాకు భేటీ వివరాలు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులతో పాటు విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధుల గురించి గుర్తు చేశానన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు బడ్జెటేతర రుణాలు తీసుకుందని, అవి ప్రస్తుతం రాష్ట్ర ఖజానాకు పెనుభారంగా మారాయన్నారు. వాటిని రీస్ట్రక్చరింగ్ చేసి, కొంత ఉపశమనం కలిగించాలని కోరానన్నారు. గత ప్రభుత్వం అధిక వడ్డీకి రూ.31,795 కోట్ల మేర అప్పులు చేసిందన్నారు. జీతాల కంటే అప్పులపై వడ్డీకే ఎక్కువ అవుతోందన్నారు. విద్యుత్ విషయంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకి రావాల్సిన నిధుల గురించి గుర్తు చేశానన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు గత కొన్నేళ్లుగా కేంద్రం నుంచి రావాల్సిన బకాయి నిధులు ఇవ్వాలని కోరానన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారుల సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు భట్టి తెలిపారు.

## హైడ్రాకు రేవంత్ ఏరికోరి తెచ్చుకున్న ఏవీ రంగనాథ్..



**నమస్తే హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా నగరంలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ – హైడ్రా సంచలనం సృష్టిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అక్రమ కట్టడాలను నోటీసులు ఇచ్చి కూల్చివేస్తోంది. తాజాగా టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది. హైడ్రా అధికారులు ప్రస్తుతం హైదరాబాద్‌లో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నారు. ఈ హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. దానికి ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించింది. ఇక ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో.. హైడ్రా అధికారులు.. అత్యాధునిక టెక్నాలజీ, మెషీన్లతో భారీ భవనాలను గంటల వ్యవధిలోనే నేలమట్టం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నో సంచలనమైన కేసులను టేకప్ చేసి.. పేరు తెచ్చుకున్న ఏవీ రంగనాథ్‌ను కాంగ్రెస్ సర్కార్ ఏరికోరి తీసుకువచ్చి.. హైడ్రా కమిషనర్‌గా నియమించింది. ఈ క్రమంలోనే అసలు ఏవీ రంగనాథ్ ట్రాక్ రికార్డ్ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. 1970 అక్టోబర్ 22వ తేదీన నల్లగొండ జిల్లాలో సుబ్బయ్య, విజయలక్ష్మి దంపతులకు ఏవీ రంగనాథ్ జన్మించారు. స్కూలు విద్య అంతా హుజూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో చేసిన ఆయన పదో తరగతి మాత్రం గుంటూరులో పూర్తిచేశారు. ఇక హైదరాబాద్‌లో ఇంటర్, ఇంజనీరింగ్ చదివారు. ఓయూలో బీటెక్ పూర్తిచేసిన తర్వాత బెంగళూరులో ఐడీబీఐ బ్యాంకులో కొంతకాలం పనిచేశారు. ఓ పక్క బ్యాంకు ఉద్యోగం చేస్తూనే గ్రూప్–1 పరీక్షలు రాసి రాష్ట్రస్థాయిలో 13వ ర్యాంక్ సాధించారు. పోలీస్ కావాలన్న ఆకాంక్షతో డీఎస్పీ ఆప్షన్ తీసుకున్న ఏవీ రంగనాథ్.. 1996 బ్యాచ్‌లో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్‌గా నియమితులయ్యారు.

## ఇకపై వారందరికి ఫుల్ పెన్షన్!



**నమస్తే హైదరాబాద్ :** పెన్షన్ స్కీమ్ విషయంలో మోడీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో పాత పెన్షన్ స్కీమ్, కొత్త పెన్షన్ స్కీమ్ స్థానంలో ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)కి ఆమోదం తెలిపింది. 25 ఏళ్లు పనిచేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం తెలిపింది. యూపీఎస్ పథకం ద్వారా 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2025 నుండి అమలు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. కేబినెట్ సమావేశానికి సంబంధించిన సమాచారంపై కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. పదేళ్లు సర్వీసు చేసిన వారికి రూ.10,000 పింఛన్ వస్తుందని తెలిపారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యలకు 60 శాతం పెన్షన్ ఇస్తారని తెలిపారు. సర్వీసులో 25 ఏళ్లు పూర్తయిన వారికి ఈ పూర్తి పెన్షన్ స్కీమ్‌ను తీసుకువచ్చింది కేంద్రం. బయో ఈ–3 విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే 11,12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్న



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 24 బెస్ట్ అవైలబుల్ సూళ్లకు నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అ న్నా రు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 బెస్ట్ అవైలబుల్ సూళ్లను (బీఏఎస్) ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ సూళ్లలో విద్య కోసం నిర్వహిస్తున్నారని ఆయన శనివారం ఎక్స్ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సూళ్లలో మొత్తం 25 వేల మంది చదువుకుంటున్నారని, ఇందు లో 18 వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7 వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులు ఉన్నట్టు పేర్కొన్నారు. అణచివేతకు గురైన వర్గాలకు సంబంధించిన వారు, తమ కుటుంబాల్లో చదువుకుంటున్న తొలితరం వారు, ఎకువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, కూలీల పిల్లలు ఉన్నారని తెలిపారు. పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు.

## హైకోర్టు స్టే ఎలా ఇస్తుంది?

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 24 ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైకోర్టు స్టే ఇవ్వడం విస్మయం కలిగిస్తోందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఆ కన్వెన్షన్ మూడున్నర ఎకరాల చెరువు భూమిని కబ్జా చేసిందని గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మార్కింగ్ కూడా ఇచ్చిందని తెలిపారు. హైకోర్టు చెబితేనే నాడు సర్వే చేయించారని గుర్తు చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూలగొట్టాలని దేశ అత్యున్నత న్యాయస్థానమే ఆదేశించిందని గుర్తు చేశారు. అయినా ఎన్ కన్వెన్షన్ వ్యవహారంపై హైకోర్టు స్టే ఇవ్వడమేంటని ప్రశ్నించారు. కళ్లకు ఉన్న గంతలను



తొలగించి భాగ్య నగరవాసులను కాపాడాలని కోరారు. ఎన్ కన్వెన్షన్‌పై గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వే, మార్కింగ్ చేసిన తర్వాత కూల్చివేయాలని చెప్పాలి గానీ, స్టే ఇవ్వడమేంటని అన్నారు. అలా చేయడం

2లో

## త్వరలో ఆర్పీఎస్ బకాయిలు రూ.200 కోట్లు

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగస్టు 24: ఆర్టీసీ ఉద్యోగుల శ్రమ, కష్టాన్ని ప్రభుత్వం గుర్తించిందని,

2లో

## విధానాల రూపకల్పనకు కులగణనే పునాది

**నమస్తే హైదరాబాద్ :** ప్రయాగ్‌రాజ్, ఆగస్టు 24: దేశ వ్యాప్తంగా కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ జరగాలని విపక్షనేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ శనివారం మరోసారి డిమాండ్ చేశారు. కులగణన

2లో

# హైకోర్టు స్టే ఎలా ఇస్తుంది?

వల్ల మీ కంటే ముందు న్యాయమూర్తి ఇచ్చిన ఉత్తర్వులను కాదనాలా..? అని ప్రశ్నించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ మీడియాతో మాట్లాడారు. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని 2014లోనే హైకోర్టు ఉత్తర్వులిస్తే ఎందుకు ఇన్నాళ్లు మీనమేషాలు లెక్కించారని.. దాని వెనక ఉన్న లాలూచీ ఏంటని మునిసిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌ను నిలదీశారు. చెరువుల ఆక్రమణలకు బాధ్యుడు నాటి మునిసిపల్ మంత్రి కేటీఆరే అని.. చెరువుల్లో అక్రమంగా భవనాలకు అనుమతులు ఇచ్చినందుకుగాను ఆయనను అరెస్టు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఎన్ కన్వెన్షన్ ఒక్కో ఫంక్షన్‌కు గడచిన పదేళ్లలో రూ.50లక్షల నుంచి రూ.కోటి వసూలు చేసిందని.. ఆ సొమ్మును వసూలు చేయాలని సర్కారును కోరారు. చెరువులు, కుంటల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమయితే.. గడచిన పదేళ్లలో కట్టిన అక్రమ కట్టడాలను ముందు కూలగొట్టాలని డిమాండ్ చేశారు. “111 జీవో పరిధిలో హరీశ్‌రావు, కవిత, కేటీఆర్‌కు ఆస్తులు లేవా..? జన్వాడ ఫాంహౌసను కూల్చివేసేందుకు ఎందుకు భయపడుతున్నారు..? కవిత, హరీశ్‌రావు ఫాంహౌసల కూల్చివేతలో ఇబ్బందేంటి..?” అని సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. గడచిన రెండు దశాబ్దాల్లో జరిగిన చెరువుల ఆక్రమణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# త్వరలో ఆర్పీఎస్ బకాయిలు రూ.200 కోట్లు

పెండింగ్‌లో ఉన్న రూ.200 కోట్ల ఆర్‌పీఎస్ బాండ్ డబ్బులను త్వరలో సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో ఇప్పటివరకు 81 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుని, రూ.2,750 కోట్లు ఆదా చేసుకున్నారన్నారు.శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్‌లో నిర్వహించిన ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ సభలో మంత్రి పొన్నం మాట్లాడారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ కొత్త బస్సులు కొంటుందన్నారు. ఇప్పటికే 3,035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, నియామక ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ పీఎఫ్, సీసీఎస్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అత్యుత్తమ సేవలందించిన 124 మంది ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ బస్టాండ్ అవార్డు ఖమ్మం నూతన బస్టాండ్‌కు, ఉత్తమ డిపో అవార్డు సత్తుపల్లి డిపోకు లభించాయి. ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో మరణించిన వరంగల్-2 డిపోకు చెందిన డ్రైవర్ మెరుగు సంపత్ కుటుంబ సభ్యులకు రూ.1.15కోట్ల బీమా చెక్‌ను మంత్రి పొన్నం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ అరుణ్ కుమార్, రీజనల్ హెడ్ సత్యం పలుగుల పాల్గొన్నారు.

# విధానాల రూపకల్పనకు కులగణనే పునాది

అంటే కేవలం ఆయా వర్గాల జనాభా వివరాలను సేకరించడం మాత్రమే కాదని, అంతకుమించి విధానపర నిర్ణయాలు తీసుకోవడానికి వేసే పునాదిలాంటిదని చెప్పారు.

90% జనాభా ఇంకా దేశంలోని ప్రధాన వ్యవస్థలతో అనుసంధానం కాలేకపోయారని, అలాంటి వారి స్థితిగతులు తెలుసుకోవాలంటే కులగణన జరపాల్సిందేనని చెప్పారు. చాలా మందికి పాలనా యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, మీడియా రంగాల్లో చోటు దక్కడం లేదని అన్నారు. వారికి నైపుణ్యం, విజ్ఞానం ఉన్నా వ్యవస్థల్లో భాగస్వామ్యం కాలేకుండా దూరంగా ఉంటున్నారని, అలాంటి వారి అభివృద్ధి కోసమే కులాల లెక్కలు కావాలని డిమాండు చేస్తున్నామని చెప్పారు.

మిస్ ఇండియా పోటీల్లో పాల్గొనేవారి జాబితాలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీల్లో ఎవ్వరికీ చోటు కల్పించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. శనివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో ప్రసంగిస్తూ కులగణన ఆవశ్యకతను రాహుల్ వివరించారు.‘కులాల లెక్కలు లేకుండా వాస్తవ రూప ప్రణాళికలను రూపొందించలేం. విధానాల రూపకల్పనకు రాజ్యాంగం ఓ గైడ్‌గా ఉపయోగపడుతోంది. సామాజిక-ఆర్థిక వివరాలను వెల్లడించే కులగణన రెండో గైడ్‌గా పనికొస్తుంది.

కుల గణన ద్వారా రాజ్యాంగాన్ని కాపాడాలన్నదే మా ప్రయత్నం. రాజ్యాంగాన్ని పేదలు, కూలీలు, గిరిజనులే కాపాడుతున్నారు....(అదానీలు కాదు)...అయితే ఆ 90 శాతం మందికి భాగస్వామ్య హక్కులు లేకపోతే రాజ్యాంగానికి రక్షణ ఉండదు” అని వ్యాఖ్యానించారు.

దేశ ప్రజలు కులగణనకు అనుకూలంగా ఉన్నారని, ప్రధాని దీన్ని అమలు చేయకతప్పదని అన్నారు. ఒకవేళ అమలు చేయకపోతే మరొకరు ప్రధాని అవుతారని వ్యాఖ్యానించారు. తర్వాత ఆయన ట్వీట్ చేస్తూ సమాజాన్ని ఎక్స్‌రే తీయడానికి కులగణన ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ఏ వర్గాలకు ఎంత భాగస్వామ్యం ఉందన్న డాటాను తెలుసుకోవచ్చని చెప్పారు.

# విద్యార్థులు సమయం వృధా చేయకుండా లక్ష్యం వైపు వెళ్లాలి వరంగల్ సిపి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి విద్యార్థులు సమయం వృధా చేయకుండా లక్ష్యసాధన వైపు వెళ్లాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం కాజీపేటలోని ఎన్ఐటి కళాశాలలో యూజీ మొదటి సంవత్సరం చదువుతున్న వివిధ బ్రాంచ్ కు చెందిన విద్యార్థి, విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం కి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి పట్టుదలతో చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. కొన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీలు, సిటీకి నాలుగు కిలోమీటర్ ల ఉంటాయని కానీ వరంగల్ లో చదివే విద్యార్థులకు సిటీ అన్నివైపులా దగ్గరలో ఉంటుందని తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా మంచి మార్గంలో వెళ్లాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుమల్,సిఐ సుధాకర్ రెడ్డి ,ఎస్సై లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన. మాజీ ఎమ్మెల్సీ కొండా



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి వరంగల్ పోస్ట్ ఆఫీస్ దగ్గరలో గల కృష్ణ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తనిఖీ చేశారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించిన కొండ మురళీధర్ రావు విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను మరియు పాఠశాలలో అందుతున్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించడంలో సఫలీకృతం అయిందని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన చదువు అందించాలని విద్యార్థినీ విద్యార్థులతో ఉపాధ్యాయులు మర్యాదగా మెలగాలన్నారు.పాఠశాల ఆవరణమొత్తం తిరిగి పరిశీలించి పాఠశాల ప్రాంగణంహౌశుభ్రంగా ఉంచాలనీ తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 91మంది లబ్ధిదారులకు 91లక్షల 10వేల 556 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 36 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 7 లక్షల 43 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూనియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించదమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దాదాపు 800 మందికి 8 కోట్ల రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి, మరియు 500 కోట్ల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగాసీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేద ప్రజలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు చేసుకున్న నెల వ్యవధిలోనే లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తామని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అందించినట్లు తెలియజేశారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి తో పాటు తగిన సిబ్బంది మరియు నిధులు మంజూరు కాబోతోందని తెలియజేసారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రి కి నిర్మాణానికి బదిలీ చేయాలని కోరమని అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి ప్రతిపాదన ఇవ్వడం జరిగిందన్నారు త్వరలోనే మంజూరు కాబోతుందని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ మంజూరుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 24:తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను తుంగతుర్తి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన105 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, అభివృద్ధిలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కంటమయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి ,డీసీఎంఎస్ మరియు పిఎసిఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు ఉప్పుల రాంబాబు పెద్ద బోయిన అజయ్ ,గుండగాని సుధాకర్, నర్సయ్య , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దు.. సి ఐ



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి) మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం అవుతాయని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్లో ని విద్యార్థులకు పోలీసు వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ ప్రాణాంతకం.. గంజాయి వినియోగిస్తే జీవితం నాశనం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. మద్యం, గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి చదువు నేర్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ నేటి యువత గంజాయి డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థాలను సేవించడంతో సకల అనర్థాలకు కారణం అవుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరంతరమైన నిఘాను ఏర్పాటు చేసి గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని డిమాండ్ చేశారన్నారు. వీటిని నిర్మూలించే కార్యక్రమంలో యువత భాగస్వాములు కావాలని, యువత ఉన్నతమైన స్థానాల్లో ఉండిహౌ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులుజానయ్య, సోమ సుందర్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు

# అల్ప్రాజోలం తయారీ కేంద్రం పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు – సుమారు 3 కిలోల అల్ప్రాజోలం స్వాధీనం

పోచారం ఆగస్టు 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, నగర శివారులోని ఘట్కేసర్ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థమైన ఆల్ప్రాజోలం తయారీని గుర్తు చప్పుడు కాకుండా చేస్తున్నారని సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీ వి బి కమలహాసన్ రెడ్డి (ఐపీఎస్ స్టేట్ టాస్క్ ఫోర్స్) ఆదేశాల మేరకు ఎస్ టి ఎఫ్ సిబ్బంది, భాస్కర్ అడిషనల్ ఎస్పీ నేతృత్వంలో ఘట్కేసర్ పరిసర ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా నిగా పెంచిగా నిందితుడు మేన శ్రీనివాస్ కదలికను సున్నంగా గమనిస్తూ ఉండగా, గుట్టు చప్పుడు కాకుండా





కాచువాని సింగారం గ్రామ సమీపంలోని గేటెడ్ కమ్యూనిటీలో ఆల్ప్రా జూలెం కేంద్రం యొక్క ఉనికిని పసిగట్టడం జరిగింది. అకస్మాత్తుగా తయారి కేంద్రంపై దాడిని నిర్వహించగా తయారు కేంద్రంలో మేన శ్రీనివాస్ మరియు తయారీ కేంద్రంలో తయారవుతున్న అల్ప్రాజోలం ప్రక్రియను పరిశీలిస్తూ సూచనలు అందిస్తున్న చంద్రశేఖర్ అదుపులోకి తీసుకొని విచారించగా, ఐదుగురు ముఠాగా ఏర్పడి ఆల్ప్రా తయారు చేస్తున్నామని అంగీకరించాడు. నిందితులు మేన శ్రీనివాస్ (47), కాకర చంద్రశేఖర్ (47), పోలిశెట్టి రాంబాబు(), తాటి లక్ష్మణ్ (50 ),రాజేశ్వరరావు (61). నిందితుల నుంచి ఆల్ప్రాజలం సుమారు మూడు కిలోలు, ఉత్పత్తికి ఉపయోగించిన ముడి సరుకు, ఉత్పత్తికి ఉపయోగించే సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు (ఇన్స్పెక్టర్, ఎస్టిఎఫ్), శివకుమార్ (సబ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ ఎస్టిఎఫ్), శివదాస్ (హెడ్ కానిస్టేబుల్ ఎస్టిఎఫ్), శివకుమార్ (కానిస్టేబుల్ ఎస్టిఎఫ్), మహమ్మద్ రిజ్వాన్ (హెడ్ కానిస్టేబుల్ ఎస్టిఎఫ్), కానిస్టేబుల్ ఎస్టిఎఫ్, భరత్ చంద్ర, దినేష్, అనిల్ కుమార్, లోకేష్ మరియు చిల్ల బాలరాజు. ఈ ఆల్ప్రా జూలై తయారీ కేంద్రాన్ని గుర్తుంచుటలో కొన్ని రోజులపాటు రాత్రింబవళ్లు శ్రమించిన ఎక్సైజ్ పోలీసులకు అభినందనలు తెలపడం జరిగింది.

# ఆకట్టుకున్న కూచిపూడి భరతనాట్య నృత్య ప్రదర్శనలు





నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్: వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు కూచిపూడి, భరతనాట్య నృత్యరీతులతో ఆలరించారు. బెంగుళూరు నుంచి విచ్చేసిన సంగీత ఇయర్ పుష్పాంజలి, శాంతాకారం, త్యాగరాజ కృతి, అన్నమాచార్య కీర్తన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం సత్యం డాన్స్ అకాడమీ, కూచిపూడి నాట్య గురువులు మేళ్లచెరువు కామేశ్వరి తన శిష్య బృందంతో కలిసి పూజ, మధురాష్టకం, కృష్ణం వందే జగద్గురుమ్, కస్తూరి తిలకం, దేహి దేహి, కొలువైతివా, శిష్టకం, తారంగం, అన్నమయ్య సంకీర్తన అంశాలను కళ్యాణి, అక్షిత, కీర్తన, సర్వాణి, శ్రీయ, అనన్యలతో కలిసి కూచిపూడి నృత్యరూపకంలో నర్తించిన తీరు ఆధ్యాంతం అలరించాయి.

# బఫర్ జోన్ లో అనురాగ్ యూనివర్సిటీ

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై ఇరిగేషన్ శాఖ అధికారి ఫిర్యాదు.

ఘట్కేసర్( నమస్తే హైదరాబాద్ ): బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని నడం చేరవు సర్వేనెంబర్ 813 పరిధి బఫర్ జోన్ లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి సంబంధించిన అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ కి సంబంధించిన బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారని పోచారం ఐటీసీ, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .. ఇరిగేషన్ అధికారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషధారణలో చిన్నారి కృష్ణులు ఉట్టి కొట్టే తీరు అందర్నీ అలరించింది. ఈ కార్యక్రమంలోని. పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న , ఉపాధ్యాయులు ప్రసాద్, పిటి రవికుమార్, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు ,

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి)తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి చెందుతుందని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనతి కాలంలోనే లక్షలాది మందికి రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చారి తాసిల్దార్ మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, పేరాల వైరస్, పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఈస్ట్ శ్రీ సాయి నగర్ లో డ్రైనేజీ క్లీన్ చేపిస్తున్న కార్పొరేటర్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలో ఉప్పొంగి పారుతున్న సందర్భంగా కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త, ఇసుక మట్టిని స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ గల్ఫర్ మిషన్ సహాయంతో మున్సిపల్ సిబ్బందితో క్లియర్ చేయించారు.

# వెంపటి ఎంపిపిఎస్ పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 24: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకునీ శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మ వేషధారణలో వచ్చి అలరించారు.. విద్యార్థులతో ఉట్టి కొట్టించి సంస్కృతిని ప్రతిబింబించే పాటలకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చక్కగా అభినయించారు.. తదనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పై స్థాయికి ఎదగాలని,ప్రతీ పండగకు సబందించి కార్యక్రమాలను వాటి ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను పిల్లలకు తెలిసేలా నిర్వహిస్తున్నామని ,ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయి అని అన్నారు. విద్యార్థులకుఆశీస్సులు అందజేసి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, శీరోజు రమాదేవి, అబ్బ గాని మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి షాప్ కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ..ఎస్సై సృజన్ కుమార్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శనివారం పలు దుకాణదారులకు స్థానిక ఎస్సై సృజన్ కుమార్ ప్రతి షాపు షాపుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు నోటీసులు ఇవ్వడం జరిగింది , ఈ సందర్భంగా ఎస్సై సుజన్ కుమార్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్ట వచ్చున్నారు . ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికంగా గుర్తు పట్టవచ్చున్నారు. ప్రతి షాప్ యజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## బి ఆర్ ఎస్ రైతు రుణమాఫీ పై ధర్నా చేయడం సిగ్గుచేటు... బయ్యం వెంకన్న



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఆగస్టు 24) రైతు రుణమాఫీ విషయం పై బి ఆర్ ఎస్ పార్టీ ధర్నాలు నిర్వహించడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయ్యం వెంకన్న శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి రైతు రుణమాఫీని గాలికి వదిలేసి కేవలం కొద్ది మంది రైతులకి మాత్రమే రుణమాఫీ చేసి జబ్బలు చరుచుకున్నారని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని 6 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని కొనియాడారు. రుణమాఫీ కానీ రైతులందరికీ రుణం మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మర్చిపోవడం వారి మతిమరుపుకు నిదర్శనమని అన్నారు.గతం లో మీ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీకి సరిపోలేదని అన్నారు. రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి రైతుల సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని లేకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు

## కొత్తపల్లి నరేష్ జయంతి సందర్బంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేత



నమస్తే హైదరాబాద్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం రాంనగర్ బస్తీలో గల ప్రభుత్వ పాఠశాలకు అదే బస్తీకి చెందిన కొత్తపల్లి నరేష్ 33వ జయంతి సందర్భంగా అయన జ్ఞాపకార్ధం అతని సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపల్లి శ్యామ్ విద్యార్థులకు పుస్తకాలు, అదేవిధంగా పాఠశాలకు అవసరమైన గ్యాస్ బట్టి, ఒక ప్రేషర్ కుక్కర్ ను అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తన సోదరుడి జ్ఞాపకార్ధం పాఠశాలకు అవసరమైన వస్తువులు వితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. శ్యామ్ కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటి సర్వే ద్వారా సమర్థవంతమైన ఓటరు జాబితాను రూపొందించాలి: ఎమ్మార్వో సురేందర్

### బి ఎల్ ఓ ల శిక్షణ కార్యక్రమంలో శంకర్ పల్లి తహసిల్దార్ సురేందర్ స్పష్టీకరణ



నమస్తే హైదరాబాద్ : శంకర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పోలింగ్ బూత్ ఆఫీసర్ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఈరోజు శంకర్ పల్లి లోని మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ఇంటింటిని సర్వే చేసి ఆ ఇంటిలో నివసిస్తున్న ఓటర్ల యొక్క నిజమైన వివరాలను సరియైన ఆధారాలతో మొబైల్ యాప్ లో పొందుపరచాలని సూచించడం జరిగింది. ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సవరించడానికి ఇది సరైన అవకాశం అని సూచించడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ శ్రద్ధగా ప్రతి ఇంటిని సర్వే చేసి ఆ ఇంట్లో నివసిస్తున్న వారి వివరాలను యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఎల్ఎంటి ఆశీర్వాదం మాట్లాడుతూ భారత ఎలక్షన్ కమిషన్ ఓటర్ జాబితాను మొబైల్ యాప్ ద్వారా పట్టిష్టపరచడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. రిసోర్స్ పర్సన్ లు యాప్లో వివరాలను ఎలా పొందుపరచాలో వివరిస్తారని వాటిని శ్రద్ధగా విని తమకు ఉన్నటువంటి సందేహాలను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. చనిపోయిన ఓటర్లను తొలగించడంతోపాటు కొత్త ఓటర్లను నమోదు చేయడం అదేవిధంగా 17 సంవత్సరాలు నిండిన వారి వివరాలను సేకరించడం ఉన్న ఓటర్ల యొక్క జాబితాలోని తప్పొప్పులను సరి చేయడం సమగ్రంగా పరీక్షించడం ఈ సర్వేలో భాగమని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊరె ళ్ళ జీవశాస్త్ర ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్ మరియు దామరగిద్ద పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీలు రిసోర్స్ పర్సనల్గా వ్యవహరించి శిక్షణ కార్యక్రమానికి వచ్చిన బూతు లెవల్ అధికారులకు అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరిగింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన-మారం జగదీష్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐకాస చైర్మన్,టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల కు ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు అయిన పెండింగ్ లో ఉన్న 4 డిఏ లను ప్రకటించాలని,సి పి ఎస్ ను తొలగించి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన పిఆర్సి ని ఆమోదయోగ్యమైన శాతం తో వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, 317 జీవో వలన నష్టపోయిన ఉద్యోగులకు వారి స్థానిక జిల్లాలకు పంపాలని, సెప్టెంబర్ ఒకటో తేదీన అన్ని జిల్లా మండల కేంద్రాలలో అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విద్రోహ దినముగా పాటించాలని,ఇటీవల జరిగిన బదిలీలలో మిగిలిపోయిన స్పౌస్ ఇతర ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయ స్టీరింగ్ కమిటీతో ప్రభుత్వం సానుకూల వాతావరణం లో చర్చలు జరపాలి అని కోరారు. ఈ పత్రిక సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కార్యదర్శి భూముల రామ్మోహన్ పిఆర్టియు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఇన్నారెడ్డి టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు కోశాధికారి ఏ సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్,రామ్ కుమార్ ,తిరుపతి, అంజయ్య సంయుక్త కార్యదర్శిలు ఎర్రోళ్ల సునీత,పద్మలత, ప్రభు,వెంకటకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్,కుమార్,సంజీవ్, ప్రణవానంద్,తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల తెలంగాణలో...భోగాలు అనుభవించిన కేసీఆర్ కుటుంబం

- కాంగ్రెస్ రైతు రుణమాఫీతో పిచ్చివాగుడు వాగుతున్న బిఆర్ఎస్ నేతలు
- తిన్నది కక్కిస్తారనే భయంతో రోడ్డున పడ్డ కేటీఆర్, హరీష్ రావు
- దోచుకోవడం, దాచుకోవడం తప్ప కెసిఆర్ కుటుంబం చేసిందేమీ లేదు
- సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ప్రజలు తిరగబడటం ఖాయం
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి



నమస్తే హైదరాబాద్ : త్యాగాల తెలంగాణలో బోగాలు అనుభవించిన కెసిఆర్ కుటుంబం రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లోని రైతు వేదిక వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేస్తుండగా, రూ రెండు లక్షల రైతు రుణమాఫీతో కల్లు తాగిన కోతిలా మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ లు రోడ్డున పడినట్లు ఎద్దేవా చేశారు. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతుల రుణమాఫీ కాకపోగా, వాటిని సైతం సరి చేసుకోవాలని సూచిస్తూ వ్యవసాయ అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేస్తున్న మంచి పనులతో ప్రజలు తమపై తిరగబడతారని భయంతో రెచ్చగొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా, అయితే వారి సభల్లో రైతులు కాకుండా కేవలం బిఆర్ఎస్ నేతలే ఉంటున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు పిచ్చివాగుడు మానకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గత పది ఏళ్ల వ్యవధిలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప వారు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు శ్రమిస్తుండగా, ప్రస్తుత రాష్ట్ర ఆదాయం బడ్జెట్ తో సంబంధంలేని కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న రుణాల మిత్తికి సరిపోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నిండా ము%శీ%చినట్లు ఆ పార్టీ నేతలు గ్రహించినప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించడం తగదని సూచించారు. లిక్కర్ కుంభకోణంలో కల్వకుంట్ల కవిత జైలు జీవితం అనుభవిస్తున్నప్పటికీ ఇంకా వారి పద్ధతి మార్చుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. అయితే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా ముందుకెళు_న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాసరెడ్డి, తమ్మలి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్టాగౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, సమీర్, షరీఫ్, సర్దార్ ఖాన్, రామచంద్ర చారి, నేతలు గాడిపల్లి శ్రీనివాస్, జహీర్, కన్నా యాదవ్, రమేష్ గౌడ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..